క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వనస్థలిపురం: చెట్ల కొమ్మల నరికివేత, మరమ్మతు పనుల కారణంగా వనస్థలిపురం సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ రాంచందర్ తెలిపారు. జహంగీర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జహంగీర్‌నగర్, మల్లికార్జున నగర్, ఇంజినీర్స్‌కాలనీ, ఆర్‌టీసీకాలనీ, చింతలకుంట విలేజి ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. సాగర్ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 వరకు శక్తినగర్, స్మార్ట్ సిటీ, సాగర్ రింగ్ రోడ్డు, రేడియో కాలనీ, చింతలకుంట, ఎస్‌కేనగర్, అనురాధా కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏడీఈ వివరించారు.

అన్నపూర్ణాదేవికి బంగారు ముక్కుపుడక సమర్పణ


పూజలు నిర్వహిస్తున్న మధుర ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి ఆలయంలో అన్నపూర్ణాదేవికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బంగారు ముక్కు పుడకను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. సంతోష్ కుమార్ స్వామి, అష్టలక్ష్మీ అక్షయ ట్రస్ట్ కోశాధికారి సోమవారపు సత్యనారాయణ, అష్టలక్ష్మి ఆలయ ట్రెజరర్ ఐత అంజయ్య, గౌరీశంకర్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్ / వనస్థలిపురం రైతుబజార్‌లలో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాటా కిలో రూ 23, వంకాయ 23, బెండ 55, పచ్చిమిర్చి 40, కాకర 35, బీర 45, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 9, క్యారెట్ 15, దొండ 28, ఆలు 19, ఉల్లి 16, గోకర 45, దోస 28, సొర 13, పొట్ల 18, అరటి 9, చిక్కుడు 40, అర్వి 70, మునగ 65, చిలగడదుంప 33, బీట్‌రూట్ 16, కీర 25, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యాప్సికమ్ 47 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు సోమవారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మహేశ్వరం: మండల కేంద్రంలోని ఏపూరి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిగురింత నర్సింహారెడ్డి ఆదివారం నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదయ్య మృతి బాధాకరమన్నారు. ఆపదలో ఉన్నవారికి ఎల్లవేలలా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అల్లె కుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునావత్ దశరథ్ నాయక్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు వత్తుల నారాయణ, ఏపూరి జంగయ్య, రాజు, సంగారెడ్డి, నవీన్, స్వామి, శశికాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులు దారి మళ్లింపు

బడంగ్‌పేట్: కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను దారిమళ్లించి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బోసుపల్లి ప్రతాప్ ధ్వజమెత్తారు. కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో శక్తి కేంద్రాల ఇన్‌చార్జి నిమ్మల రవికాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాగోస- బీజేపీ భరోసా పేరుతో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన సాగిస్తోందన్నారు. కేసీఆర్‌కు సీఎంగా అవకాశం ఇస్తే అబద్ధాలు, మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగులను పట్టించుకునే వారే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ధరణి పేరుతో రైతులను గోస పెడుతున్నారని మోడీతోనే దేశానికి సుపరిపాలన అందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునిత, తోట శ్రీధర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, రఘునందన్‌సింగ్, బూత్ అధ్యక్షుడు తోట ప్రతాప్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, అంజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ప్రతాప్


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి


ఎన్టీఆర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి

స్ఫూర్తిప్రదాత ఛత్రపతి శివాజీ

ఘనంగా శివాజీ జయంతి
- నివాళులర్పించిన ప్రముఖులు
- ఛత్రపతి ఆశయ సాధకు కృషిచేయాలని పిలుపు


మన్సూరాబాద్‌లో ఛత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్‌బీనగర్: మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతిని ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పోరాటానికి, ధీరత్వానికి, దేశభక్తికి ఆయన ప్రతిరూపమన్నారు.

హిందూధర్మ పరిరక్షణకు ఛత్రపతి అవిరళ కృషి

చంచల్‌గూడ: కులాలకు అతీతంగా హిందువులు సంఘటితంగా ఉన్నప్పుడే ధర్మ రక్షణ సాధ్యమవుతుందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సహదేవ్‌యాదవ్ అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆదివారం కుర్మగూడ డివిజన్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శివాజీ జీవితాన్ని ప్రపంచ దేశాలు కూడా ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. హిందూ సామ్రాజ్యం అంతరించకుండా ఛత్రపతి శివాజీ ఎంతో కృషి చేశారన్నారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా, నాయకులు సురేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, దశరథలక్ష్మీ, కట్ట సుదర్శన్, లడ్డు, నాగరాజు, గౌతమ్, అజయ్, ప్రమోద్, శశి పాల్గొన్నారు.

మలక్‌పేట నియోజకవర్గం పరిధిలో...

మలక్‌పేట: శివాజీ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. వివేకానంద్ చౌరస్తాలో యువజన నాయకుడు రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సేవల్ని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీజేపీ నాయకులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సండడి సురేందర్‌రెడ్డి, రమేష్ రెడ్డి, యాదగిరి సురేందర్, కొంగర ప్రవీణ్, మోహన్‌రెడ్డి, బాలా, నవీన్ పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్: హైందవ సామ్రాజ్య స్థాపకుడు, దేశభక్తి, దైవభక్తి, ధీరత్వానికి మారుపేరు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్-2 కాలనీలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భరత మాత ముద్దుబిడ్డ ధైర్యానికి, దేశభక్తికి మారుపేరు అని కొనియాడారు. నేటి యువత శివాజీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్‌కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, బీజేపీ నేత ఓంకార్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


చైతన్యపురిలో పేరాల శేఖర్‌రావు, రాంమోహన్‌గౌడ్


గడ్డిఅన్నారంలో కార్పొరేటర్ ప్రేం మహేశ్వరరెడ్డి


మన్సూరాబాద్‌లో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి


హయత్‌నగర్‌లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి


మూసారంబాగ్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

సైదాబాద్‌లో బందోబస్తును పర్యవేక్షించిన కొత్వాల్


సైదాబాద్‌లో బందోబస్తును పర్యవేక్షిస్తున్న సీపీ సీవీ ఆనంద్

సైదాబాద్: మూడున్నర దశాబ్దాల తరువాత రెండు వర్గాలకు చెందిన పండగలు ఒకే రోజు రావడంతో హైదరాబాద్ నగర పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు. శనివారం హిందువులు మహాశివరాత్రి, ముస్లింలు షబ్-ఎ-మెరాజ్ (జగ్‌నే కీ రాత్) వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నారు. పాతబస్తీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అదనపు బందోబస్తు నిర్వహించారు. శనివారం రాత్రి సైదాబాద్‌లోని సౌత్ ఈస్ట్ డీసీపీ కార్యాలయానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ చేరుకున్నారు. అక్కడి నుంచే పాతబస్తీలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. సౌత్ ఈస్ట్ డీసీపీ చెన్నూరి రూపేష్, మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్‌తో కలిసి ఆయన సైదాబాద్‌లో బందోబస్తును పరిశీలించారు.

యువతలో ఉత్సాహం నింపేందుకే పోటీలు



ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ లీగ్ పోటీలను చిలుకానగర్ ప్రతిభ స్కూల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, ఉప్పల్ బీజేపీ కన్వీనర్ దేవసాని టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ యువతలో క్రీడాసక్తి పెంచేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం గెలుపొందిన కళ్యాణపురికి చెందిన ఆసిఫ్ టీంకు సీసీఎల్ క్రికెట్ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో గోనే శ్రీకాంత్, పాల్వంచ విట్టల్, అలే నరేంద్ర, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి కృషి


కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న కాలనీ వాసులు

లింగోజిగూడ: డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని, ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శ్రీరామ్‌నగర్‌కాలనీలో ఆదివారం స్థానికులతో సమావేశమయ్యారు. అనంతరం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం, నీటి వృథాను అరికట్టాలని, డ్రైనేజీలలో పూడికతీత తదితర సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కాలనీ అధ్యక్షుడు ఎం.రాంచందర్, సభ్యులు సుఖేష్, బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, భగవాన్‌దాస్, వి.శ్రీనివాస్, అశోక్, చంద్రుడు, శివ, నేతలు రోహిత్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త రోడ్డుతో వెసులుబాటు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో రూ.1.30 కోట్ల వ్యయంతో రోడ్డును నిర్మిస్తున్నామని, ఇది స్థానికులకు ఎంతో వెసులుబాటుగా మారనుందని కౌన్సిలర్లు కె.లక్ష్మీనారాయణ, పి.శంకర్ అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ముత్యాలమ్మ ఆలయం నుంచి శ్రీరాం కాలనీకి వచ్చే రహదారి శిథిలావస్థకు చేరడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతూ వచ్చారన్నారు. సమస్యను మున్సిపల్ కౌన్సిల్‌కు, మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరయ్యాయన్నారు. నీరు నిలిచే ప్రాంతాల్లో సీసీ రోడ్డు, పల్లపు ప్రాంతాలలో బీటీ రోడ్లను వేస్తామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూస్తున్నామన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి


విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న శ్యామల యాదగిరి, గుమ్మడి వెంకట్‌రెడ్డి

నాగోలు: మహాశివరాత్రి సందర్భంగా గుమ్మడి వెంకట్‌రెడ్డి (జీవీఆర్) ఆధ్వర్యంలో నాగోలు డివిజన్ జైపురికాలనీలో క్రికెట్ టోర్నీని నిర్వహించారు. పోటీల్లో 26 జట్లు పాల్గొన్నాయి. శనివారం రాత్రి జరిగిన ఫైనల్స్‌లో సరూర్‌నగర్ టీమ్ విజేతగా నిలిచింది. రన్నర్‌ప్‌గా జైపూర్ కాలనీ టీం నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం నాగోలులో జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా జైపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్యామల యాదగిరి పాల్గొని జీవీఆర్ లీగల్ టీం ఆర్గనైజర్ గుమ్మడి వెంకట్ రెడ్డితో కలసి మొదటిగా గెలుపొందిన వారికి రూ. 13 వేలు, ట్రోఫీని అందజేశారు. రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ. 5 వేలు, మెడల్స్‌ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... మూడేళ్లుగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జైపురికాలనీ జీవీఆర్ టీం సభ్యులు శ్రవణ్, సంజయ్, బిట్టుకుమార్, కార్తీక్, మనోజ్, శివ పాల్గొన్నారు. కార్యక్రమంలో శివకుమార్ యాదవ్, మనోజ్ గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

షర్మిల అరెస్టు అప్రజాస్వామికం: మామిడి రామచందర్

- పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే అరెస్టు
- వైఎస్సార్‌టీపీ ఎల్‌బీనగర్ కో ఆర్డినేటర్ మామిడి రామచందర్

నాగోలు: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వై.ఎస్.షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా 3800 కిలోమీటర్లు పూర్తిచేసుకుని మహబూబాబాద్ పట్టణంలో పాదయాత్ర చేస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి షర్మిలను హైదరాబాద్‌కు తరలించడం రాష్ట్ర ప్రభుత్వ నీతిమాలిన చర్య అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఎల్‌బీనగర్ కో ఆర్డినేటర్ మామిడి రామచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కొత్తపేటలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో షర్మిల ప్రతి నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని స్థానికంగా ఉండే అవినీతిపై ప్రశ్నిస్తూ యాత్రను కొనసాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి షర్మిలకు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేకు పాలకులు కుట్రపూరితంగా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. పార్టీ రంగారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొడ శ్రావణ్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కోట్ల వాసుదేవ్, నేతలు జితేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖదీర్‌ఖాన్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్‌కుమార్

నాగోలు: మెదక్ పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురై మృతి చెందిన మహమ్మద్ ఖదీర్ ఖాన్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొంగతనం చేశాడనే అనుమానంతో కూలీ పని చేసుకొని జీవనం గడిపే ఖదీర్‌ఖాన్‌ను పోలీసులు అనాగరికమైన పద్ధతులతో విచారించడం అత్యంత సిగ్గుచేటన్నారు. ఐదు రోజులు చిత్రహింసలకు గురిచేసి నేరాన్ని ఒప్పించే ప్రయత్నం చేయడం దారుణమని దుయ్యబట్టారు. అతను పది రోజులుగా పలు దవాఖానలలో చికిత్స పొందుతూ మృతి చెందడం యావత్తు తెలంగాణ సమాజాన్ని కలిచి వేసిందన్నారు. పోలీసుల విచారణ తీరును తెలంగాణ జన సమితి పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలవుతోందని గొప్పలు చెబుతున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలన్నారు. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు మేరకు ఈ కేసును లాకప్ డెత్‌గా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. ఖదీర్‌ఖాన్‌ను చిత్రహింసలకు గురిచేసిన ఏఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారంతోపాటు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి డిమాండ్ చేశారు. విచారణను తప్పుదోవ పట్టిస్తున్న మెదక్ డీఎస్పీని వెంటనే బదిలీ చేసి, సక్రమంగా విచారణ జరిగేలా ప్రభుత్వం చూడాన్నారు. ఈ మేరకు ఎల్‌బీనగర్ ఎల్‌బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి కె.వి.రంగారెడ్డి, జిల్లా నేతలు మధుసూదన్, రాములు, వెంకట్‌రెడ్డి తదితరులు డిమాండ్ చేశారు.

ముగిసిన నవ చండీ యాగం

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేజ్-2లోని రేణుక రాజేశ్వరి పీఠం జగన్మాత ఆలయంలో మొల్లురి నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుద్ర సహిత నవచండీ యాగం ముగిసింది. చివరి రోజైన ఆదివారం లక్ష్మీనరసింహ స్వామి అలంకారంలో దర్శమిచ్చిన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘనంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

సందడిగా నాటకాల ప్రదర్శన


నాటకంలోని ఓ సన్నివేశం

వనస్థలిపురం: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వనస్థలిపురం సచివాలయ నగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో, రాత్రి సాహెబ్‌నగర్ వెంకటేశ్వర కాలనీ పార్కులో ప్రదర్శించిన శ్రీ శివపార్వతుల కల్యాణం పౌరాణిక పద్య నాటకాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. నాటకంలో పాత్రధారులు తమ అపూర్వ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భక్త సమాజం అధ్యక్ష, కార్యదర్శులు సూర్యప్రకాష్, సి.హెచ్.వి.ఆర్.కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. శివపార్వతుల కల్యాణం

మన్సూరాబాద్: సెంట్రల్‌బ్యాంక్ కాలనీలోని ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. అనంతరం ఉపవాస దీక్షా పరులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, సిద్దగొని జగదీష్‌గౌడ్, నర్సింహ, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

హయత్‌నగర్‌లో...

హయత్‌నగర్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హయత్‌నగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పార్వతీపరమేశ్వరుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు జనమంచి శేఖర్‌శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణల నడుమ జరిగిన వేడుకల్లో వేలాది మంది భక్తుల పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తలంబ్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సిజాటి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బండారి ఆగమయ్య, కళ్లెం పద్మారెడ్డి, దేవమోని దాసు, నాయకులు భాస్కర్‌సాగర్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మన్సూరాబాద్ సెంట్రల్‌బ్యాంక్‌కాలనీలో శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి


హయత్‌నగర్‌లో తాళిని చూపుతున్న పండితులు


కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు